


# Dr.PRK పవర్

పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప


రామకృష్ణ హాస్పిటల్స్

పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.

నిరుపేదలకు ఉచిత వైద్యం



రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ

సెల్: 9849485100


సంపుటి : 01 సంచిక : 344 | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4



### వైభవంగా తెలంగాణ

## ప్రజా పాలన దినోత్సవం

**పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి**

**అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి**

**సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం**

**రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు**

హైదరాబాద్, పవర్ న్యూస్

తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## నిజామాబాద్‌లో యూట్యూబర్ వైష్ణవి భర్త హత్య

**కొబ్బరి బొండాల కత్తితో దాడి చేసి చంపిన వ్యక్తి**

**భార్య వైష్ణవి హత్య కేసులో హరిబాబు గతంలో నిందితుడు**

**పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని పోలీసుల అనుమానం**

**ఈ దాడిలో ముగ్గురు పాల్గొన్నట్లు ప్రాథమికంగా గుర్తింపు**

హైదరాబాద్, పవర్ న్యూస్

నిజామాబాద్ నగరంలో పట్టపగలే యూట్యూబర్ భర్త హత్య జరిగింది. యూట్యూబర్ వైష్ణవి భర్త చిట్టూరి హరిబాబు (26)ను గుర్తుతెలియని వ్యక్తి కిరాతకంగా నరికి చంపాడు. నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్ద ఈ ఘోరం జరిగింది. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన

**అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న జోగులాంబ గద్వాల జిల్లా... గుడ్డం దొడ్డి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 15 టీఎంసీలకు పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం.**

**న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి.**

**గద్వాలలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు**







హైదరాబాద్, పవర్ న్యూస్

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా రంజక పాలన సాగిస్తున్నట్లు న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఐడిఓసి ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఏపీ జితేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు బొకేలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం గాంధీజీ, అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. తెలంగాణ, వందేమాతరం గీతాలను ఆలపించిన అనంతరం ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రసంగిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఆడపడుచులకు ఉచిత ప్రయాణ పథకములో భాగంగా జిల్లాలో ఇప్పటివరకూ సుమారు 3.36 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారన్నారు. దీని ద్వారా మహిళలకు రూ.129.03 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని" మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం క్రింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఈ పథకంలో భాగముగా ఇప్పటి వరకు 18,431 మందికి వివిధ రకాల వైద్య సేవలు అందించామనీ తెలిపారు. ఇందుకు గాను రూ.53.29 కోట్ల వ్యయము చేయడము జరిగిందన్నారు. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా మన ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో జిల్లాలో 58,113 రైతులకు సంబందించి రూ.513.99 కోట్ల పంట రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 2026-27 వానాకాలం సీజనులో 1,72,417 మంది రైతులకు రూ.263 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడము జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో నగదు జమచేయడం జరిగిందన్నారు. ఈ యాసంగి సీజనుకు గాను 75 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 7091 మంది రైతుల నుండి 50,725 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేసి రూ.121.18 కోట్లను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖకు సంబందించి నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాలలో, అమలు చేస్తున్న వివిధ పథకాలలో ఉత్తమ పని తీరు ర్యాంకింగ్ లో జోగుళాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 5వ స్థానముతో ప్రతిభ చాటిందని తెలిపారు. ఈ సంవత్సరం ఆగష్టు నుంచి అక్టోబర్ 2026కు గాను జిల్లాలో 1,90,671 రేషన్ కార్డుదారులలో 6,76,293 మందికి మూడు నెలలకు 12,110 మెట్రిక్ టన్నుల ఉచిత రేషన్ సన్న రకం బియ్యాన్ని 337 రేషన్ దుకాణాల ద్వారా లబ్దిదారులకు ముందుగానే పంపిణీ చేయడము జరిగిందని పేర్కొన్నారు. జిల్లా మొత్తం 1,89,757 స్మార్ట్ రేషన్ కార్డ్స్ ఇవ్వడము జరిగిందన్నారు. రాష్ట్రంలో మొదటి దశలో నిరుపేదలకు నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం జరిగిందన్నారు. రెండవ దశలో గుడిసెల్లో నివసించే వారు పక్క గృహాలు నిర్మించుకునేందుకు నియోజక వర్గానికి 2,000 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామన్నారు.

జిల్లాలో 6795 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంనకు మంజూరు కాగా ఇప్పటివరకు 649 ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి అయినవి, ఇందులో 388 ఇందిరమ్మ ఇళ్ళలో గృహ ప్రవేశము చేయగా, 5146 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. "500 రూపాయలకే వంట గ్యాస్ పథకం" క్రింద జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో 95,754 మందికి లబ్ధి చేకూర్చడము జరిగిందని పేర్కొన్నారు. దీనికి గాను ప్రభుత్వం రూ.19.98 కోట్ల సబ్సిడీ అందజేయడము జరిగిందన్నారు. "గృహజ్యోతి పథకం" 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకూ 88,766 కుటుంబాలకు సంబందించిన 21,23,571 జీరో బిల్లులకు సంబందించి రూ.57.08 కోట్ల సబ్సిడీని ఇవ్వడము జరిగిందన్నారు.

## తెలంగాణ పోలీస్ నియామక పరీక్షల తేదీలు ఇవే!

**నవంబర్ 29న ఎస్ఐ, డిసెంబర్ 20న కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష**

**మొత్తం 7,437 పోస్టులకు 5.77 లక్షలకు పైగా దరఖాస్తులు**

హైదరాబాద్, పవర్ న్యూస్

ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌కు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడిగింపు

తెలంగాణలో పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న లక్షలాది మంది నిరుద్యోగులకు కీలకమైన ప్రకటన వెలువడింది. ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రాథమిక రాత పరీక్ష (ప్రిలిమినరీ) తేదీలను తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఖరారు చేసింది. ఈ వివరాలను టీఎస్ఎల్ పీఆర్బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

**అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుదాం -- డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**

(హనుమకొండ -- పవర్):

హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొని, తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ:అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: తెలంగాణ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన వీరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగుదాం: ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, సామాజిక న్యాయం కోసం ప్రతి



ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల హక్కులు మరియు గౌరవాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేసీఆర్ కుటుంబ భూములపై విచారణ జరపాలి: మహేశ్ గౌడ్

హైదరాబాద్, పవర్ న్యూస్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ ఆస్తులపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబానికి అంతటి భారీ స్థాయిలో భూములు ఎక్కడి నుంచి వచ్చాయో తేల్చేందుకు సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన భూముల వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే బహిర్గతం చేశారని మహేశ్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2009లో కేసీఆర్‌కు ఎలాంటి భూమి లేదని, 2014 నాటికి 35 ఎకరాలు ఉండగా, 2018 నాటికి ఆ విస్తీర్ణం మరింత పెరిగిందని తెలిపారు. 2023 నాటికి కేసీఆర్ పేరిట 53 ఎకరాలు ఉండగా, కేటీఆర్ మరో 67 ఎకరాలు కొనుగోలు చేశారని వివరించారు. మొత్తంగా 2023 నాటికే ఆ కుటుంబం పేరిట 123 ఎకరాలు భూమి ఉందని పేర్కొన్నారు. అఫిడవిట్లలో ప్రకటించిన ఆస్తులకు, వాస్తవాలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. భూములకు సంబంధించిన "22ఏ" వివాదంపై కూడా ప్రస్తుతం విచారణ జరుగుతోందని వెల్లడించారు. ఇదే క్రమంలో బీఆర్ఎస్ నేతల తీరుపై ఆయన నిప్పులు చెరిగారు. స్పీకర్ తల్లిని ఉద్దేశించి వారు వాడిన అనుచిత భాషను, పోలీసుల పట్ల వారి ప్రవర్తనను తీవ్రంగా తప్పుపట్టారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారన్న ఆరోపణలను ఆయన ఖండించారు. వీడియోలను పరిశీలిస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉద్దేశపూర్వకంగా దూకుడుగా వ్యవహరించినట్లు స్పష్టమవుతోందన్నారు.

# ములుగు కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క




(ములుగు -- పవర్):
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, ఆమె గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ:సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజే ప్రజా పాలన: భారతదేశ చరిత్రలో ప్రజా పాలన కార్యక్రమాలు సువర్ణాక్షరాలతో గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. అభివృద్ధిలో తెలంగాణ ముందంజ: ప్రజా పాలన మరియు సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిపథంలో ముందంజలో ఉందని చెప్పడానికి ఎంతో గర్విస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ములుగు జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మేజిస్ట్రేట్ భోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) శబరీష్ (లేదా సుధీర్ రామ్‌నాథ్ కేకన్), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్ రావు, ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) లెనిన్ వత్సల్ టోప్పో పాల్గొన్నారు.
అలాగే జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) వి. రవికుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కె. కృష్ణవేణి, ములుగు తహసీల్దార్ (ఎమ్ఆర్ఓ) ఎన్. విజయభాస్కర్, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ

### ప్రధాని మోదీ సేవలను కొనియాడిన బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు



(గూడెప్పాడ్ -- పవర్):
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గూడెప్పాడ్ గ్రామంలో బీజేపీ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జాతీయ పతాకావిష్కరణ చేసి, ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, నిరుపేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సేవలు అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, యువ మోర్చా మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి వార్డు మెంబర్లు కందకట్ల లలిత, బలభద్ర దినేష్, బలభద్ర చిరంజీవి మౌనిక, బూత్ అధ్యక్షులు కాడాబోయిన సునీల్, పెండ్యాల సునీల్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు దిలీప్, పరికి రాజు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి, సాయిరాం, పెద్దలు బలభద్ర రమేష్, వంగర రాంబాబు, సముద్రాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం: పాల్గొన్న బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్ రెడ్డి




(హనుమకొండ -- పవర్):
భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సైన్స్ భవనంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి అనిల్ మరియు ఆయన కుమారుడు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
రక్తదానం చేసిన తండ్రీకొడుకులను బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్ రెడ్డి అభినందిస్తూ, వారికి రెడ్ క్రాస్ సంస్థ తరపున ప్రశంసా పత్రాలను (సర్టిఫికెట్లు) అందజేశారు.
ఈ సందర్భంగా డా. పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ:
రక్తదానం -- మహాదానం: ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేయడం ఎంతో ప్రాధాన్యమైనదని, మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని పేర్కొన్నారు.
యువతకు పిలుపు: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని, యువత మరింత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొన్నారు.

---

## ఆత్మకూరులో వినాయక చవితి వేడుకలు: గణనాథులకు ప్రత్యేక పూజలు చేసిన డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

(ఆత్మకూరు -- పవర్):
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆత్మకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల్లో కొలువుదీరిన స్వామివార్లకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
గ్రామంలోని వివిధ గణేష్ మండపాల వద్దకు చేరుకున్న ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి పట్టువస్త్రాలు, ఫలాలు సమర్పించి ప్రత్యేక అర్చనలు చేశారు.
ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ:
ప్రజలకు శుభాకాంక్షలు: గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.
ఐక్యతకు ప్రతీక: వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక చింతనను, సద్భావనను పెంచి గ్రామీణ ప్రాంతాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## హనుమకొండలో ప్రజా పాలన దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
### సమీకృత కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలు -- పాల్గొన్న కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు




(హనుమకొండ -- పవర్):
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం -- 2026 వేడుకలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుడా ఛైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. అలాగే హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్య శారద, కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ శ్వేత, కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్‌లో వైభవంగా అన్నదాన కార్యక్రమం

### ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ
### భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు -- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

(ఎన్టీఆర్ నగర్ -- పవర్):



గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఎన్టీఆర్ నగర్‌లో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కొలువుదీరిన స్వామివారికి ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులు దగ్గరుండి భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామివారి సేవా కార్యక్రమాల్లో భాగంగా అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపుతూ వేడుకలను దిగ్విజయం చేస్తున్న యూత్ సభ్యుల సేవలను స్థానికులు, పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

– పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ

## ఉమ్మడి వరంగల్ పోలీసు ఉద్యోగార్థులకు ఉచిత కోచింగ్: ఈ నెల 20న స్క్రీనింగ్ టెస్ట్ -- సీఐ జి. బాబులాల్

(ఆత్మకూర్ -- పవర్ )



ఉమ్మడి వరంగల్ (వరంగల్, హనుమకొండ, జనగామ) జిల్లాలకు చెందిన ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ల ప్రత్యేక సహకారంతో ఉచిత కోచింగ్ అందించనున్నట్లు ఆత్మకూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) జి. బాబులాల్ తెలిపారు. పోలీసు ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక కోసం ఈ నెల 20-09-2026 (ఆదివారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు.
పరీక్షా కేంద్రాల వివరాలు:
వరంగల్: సీకేఎం కాలేజ్, దేశాయిపేట
హనుమకొండ: ఎస్వీఎస్ కాలేజ్, రామారాం
జనగామ: సీజేఐటీ ఇంజనీరింగ్ కాలేజ్, యశ్వంతపూర్ క్రాస్ రోడ్
పరకాల: ప్రభుత్వ జూనియర్ కాలేజ్
నర్సంపేట: బిట్స్ కాలేజ్, లక్నేపల్లి
ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో పాల్గొనాలని భావించే అర్హులైన అభ్యర్థులు అందుబాటులో ఉన్న గూగుల్ ఫామ్ లింక్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సీఐ జి. బాబులాల్ సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి

### -- కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, తాతా మధు సభ్యత్వాలు రద్దు చేయాలి

### తెలంగాణ ఎన్నికల కమిషన్‌ను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రేగుంట సునీల్ మాదిగ



(హైదరాబాద్ -- పవర్): మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఈరోజు తెలంగాణ ఎన్నికల కమిషన్‌ను కలిసి బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, తాతా మధు సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు.డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ:"బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి దుర్భాషలు మాట్లాడిన ఘటన జరిగింది. ఆ ఘటనకు సంబంధించి కేసు కూడా నమోదైంది. ఆ విషయంపై కేసీఆర్ ఒక పెద్దమనిషిగా స్పందించి వివరణ ఇవ్వాలని కోరేందుకు దళితులు ఆయన ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన తర్వాత, దళితులు వెళ్లిన ప్రదేశాన్ని పసుపు నీటితో శుద్ధి చేసిన ఘటన కూడా జరిగింది. ఈ ఘటనలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు మరియు ఇతర ఆధారాలను ఎన్నికల కమిషన్‌కు సమర్పించాం.ఇంతటి తీవ్రమైన ఘటనలు జరిగిన నేపథ్యంలో రాజకీయ పార్టీగా బీఆర్ఎస్ రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలు, ఎన్నికల కమిషన్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు లోబడి పనిచేస్తుందా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ జరగాలి. పార్టీ ప్రజాప్రతినిధులు కూడా రాజ్యాంగ విలువలకు లోబడి వ్యవహరించాల్సిందే. అందుకే బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయడంతో పాటు, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, తాతా మధు సభ్యత్వాలను కూడా చట్టపరంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం రద్దు చేయాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు.రేగుంట సునీల్ మాదిగ మాట్లాడుతూ:"దళితులను అవమానించే విధంగా జరిగిన ఈ ఘటనలు సాధారణమైనవి కావు. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కును, దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉంది. మేము ఎన్నికల కమిషన్‌కు వీడియోలు, ఫొటోలు సహా పూర్తి ఆధారాలు సమర్పించాం. వాటిపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించి, బీఆర్ఎస్ పార్టీ గుర్తింపుపై మరియు సంబంధిత ప్రజాప్రతినిధుల సభ్యత్వాలపై చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలి. దళితుల గౌరవానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

## చెరువులో పడి ఇద్దరు యువకుల మృతి -- ఘటనా స్థలానికి చేరుకుని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### బాలయ్యపల్లిలో విషాదఛాయలు -- మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా



(గీసుగొండ -- పవర్): గణేష్ నిమజ్జనం కోసం వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన అత్యంత బాధాకరమైన ఘటన గీసుగొండ మండలంలో చోటుచేసుకుంది.
గీసుగొండ మండలం బాలయ్యపల్లి గ్రామానికి చెందిన రాగిరి గణేష్, నల్ల సిద్ధార్థలు నిమజ్జనం నిమిత్తం వెళ్లి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకన్జర్ల గ్రామంలోని చెరువులో ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. ఈ చేదు వార్త తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతి, తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.
యువకుల మృతదేహాలను స్వగ్రామమైన గీసుగొండ మండలం బాలయ్యపల్లికి తీసుకురావడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలిసిన వెంటనే పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు బాలయ్యపల్లి గ్రామానికి చేరుకున్నారు. రాగిరి గణేష్, నల్ల సిద్ధార్థ మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి భావోద్వేగంతో అశ్రు నయనాల నడుమ నివాళులర్పించారు.
అనంతరం శోకసంద్రంలో మునిగిపోయిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ:
తీరని లోటు -- తీవ్ర సంతాపం: కాళరాత్రిలా మారిన ఈ ప్రమాదంలో ఇద్దరు ఉత్సాహవంతమైన యువకులు మృతి చెందడం అత్యంత బాధాకరమని, వారి మృతి ఆయా కుటుంబాలకు, గ్రామానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.
కుటుంబాలకు భరోసా: మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున, తన వ్యక్తిగత తరపున అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని స్పష్టమైన భరోసా ఇచ్చారు.
ఆత్మశాంతి చేకూరాలి: అకాల మరణం చెందిన రాగిరి గణేష్, నల్ల సిద్ధార్థల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కొండంత దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## డీసీసీ భవన్‌లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



(హనుమకొండ -- పవర్): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో గురువారం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ:
స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు నిదర్శనం: తెలంగాణ ప్రజలు నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సాధించుకున్న చారిత్రాత్మక దినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట యోధుల వీరోచిత త్యాగాలు, అమరవీరుల బలిదానాల పునాదులపైనే నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని అన్నారు.ప్రజాపాలన ప్రాధాన్యత: గత పాలకుల హయాంలో ప్రజల గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు జరిగాయని విమర్శిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన 'ప్రజాపాలన' అందిస్తోందని తెలిపారు.ఆరు గ్యారంటీల అమలు: నాడు సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక తెలంగాణను, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల సమర్థవంతమైన అమలు ద్వారా ప్రజలకు చేరువ చేస్తోందన్నారు.నియోజకవర్గ ప్రగతికి కృషి: వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్‌ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, వివిధ కార్పొరేషన్ల జిల్లా ఛైర్మన్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్‌జీపీఆర్ఎస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ సేవాదళ్ ప్రతినిధులు మరియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో కుడా అభివృద్ధి పనులపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సమీక్ష

### నగర సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత: ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



(హనుమకొండ -- పవర్): కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులపై వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో గురువారం కుడా కార్యాలయ మినీ సమావేశ మందిరంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కుడా ఛైర్‌పర్సన్ శ్రీమతి గుండు సుధారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కుడా పరిధిలోని పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజలకు మెరుగైన సౌకర్యాల లభ్యత మరియు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై ప్రజాప్రతినిధులు, అధికారులు వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించారు. వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో చేపట్టే అభివృద్ధి పనుల రూపకల్పన, ప్రాధాన్యతా క్రమం మరియు అమలు విధానంపై ప్రత్యేక దృష్టి సారించారు.
?ఈ సమీక్షా సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ:సమగ్ర అభివృద్ధే లక్ష్యం: వరంగల్ మహా నగరంతో పాటు కుడా పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.భవిష్యత్ అవసరాలకు ప్రణాళికలు: రాబోయే రోజుల్లో పెరుగుతున్న జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా వరల్డ్ బ్యాంక్ నిధులతో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో కుడా వైస్ ఛైర్‌పర్సన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్యశారద, బల్దియా కమిషనర్ టి. వెంకన్న, సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్‌రావుతో పాటు వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు బయానా, నేహా వ్యాస్, అపూర్వ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పరకాల ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామం వద్ద జాతీయ పతాకావిష్కరణ -- పరకాల అమరధామం మరో జలియన్‌వాలాబాగ్: రేవూరి ప్రకాష్ రెడ్డి



(పరకాల -- పవర్): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు పరకాల పట్టణ కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మరియు అమరధామం ప్రాంగణంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పతాకావిష్కరణ అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల సుదీర్ఘ పోరాట ఆకాంక్షలు, అమరుల త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛా వాయువులు లభించాయని, రాష్ట్రం సాధించిన ప్రగతిని ప్రతీ ఒక్కరూ గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ:ప్రజా సంక్షేమమే లక్ష్యం: తెలంగాణ ప్రజలకు మరింత మెరుగైన పాలన, సంక్షేమం మరియు అభివృద్ధి ఫలాలు పారదర్శకంగా అందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.అమరుల త్యాగాలు చిరస్మరణీయం: అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే కాకుండా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.చారిత్రాత్మక క్షేత్రం పరకాల: పరకాల అమరధామం (అమరరామం) నేల పోరాటాల గడ్డ అని, తెలంగాణ స్వాతంత్ర్య ఉద్యమంలో ఇక్కడి ప్రజల త్యాగాలు 'మరో జలియన్‌వాలాబాగ్' సంఘటనను తలపిస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి, ఎంపీ కడియం కావ్య

## అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరులకు భావోద్వేగ నివాళులు

(హనుమకొండ -- పవర్):

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అధికారిక వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అంతకుముందు హనుమకొండ అదాలత్ సర్కిల్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల పోరాటాలను, త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ:

అమరుల త్యాగాలు చిరస్మరణీయం: అమరవీరుల నిస్వార్థ త్యాగాల



పునాదులపైనే స్వేచ్ఛా తెలంగాణ సాధ్యమైందని, వారి ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ప్రజా సంక్షేమ పాలన: కలెక్టరేట్ వేదికగా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాపాలన ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి, బల్దియా కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, డీఆర్వో శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదుసు లక్ష్మీనారాయణ గారి చిత్రపటానికి అంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

## శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

(వర్ధన్నపేట -- పవర్):

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మంగళమ్మకుంట ప్రాంతానికి చెందిన ముదుసు ప్రశాంత్ గారి తండ్రి దివంగత ముదుసు లక్ష్మీనారాయణ గారి దశదిశ దినకర్మ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ అరూరి రమేష్ గారు గురువారం పాల్గొని, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కార్యక్రమంలో భాగంగా ముదుసు లక్ష్మీనారాయణ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, అరూరి రమేష్ గారు లక్ష్మీనారాయణ గారి కుమారుడు ప్రశాంత్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ సానుభూతి తెలిపారు. లక్ష్మీనారాయణ గారి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని



పేర్కొంటూ, ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. అరూరి రమేష్ గారు మాట్లాడుతూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ముదుసు కుటుంబ సభ్యులు, బంధువులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన లింగాల కేదారి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాయిని

## ప్రభుత్వపరంగా రూ. లక్షల ఆర్థిక సాయం -- కుటుంబానికి అండగా ఉంటామని హామీ

(హనుమకొండ - - పవర్):



ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా అదాలత్ సర్కిల్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి కోరిక మేరకు పక్కనే ఉన్న దివంగత లింగాల కేదారి కుటుంబాన్ని నేరుగా పరామర్శించారు. ఇటీవల సంభవించిన విషాదకర విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన లింగాల కేదారి దంపతుల కుటుంబ సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిలు పరామర్శించి, వారి బాధాకర కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ కాలంలో లింగాల కేదారి అందించిన నిస్వార్థ సేవలను, పార్టీకి ఆయన చేసిన సేవలను మంత్రి పొంగులేటి గారికి వివరించారు. కష్టాల్లో ఉన్న వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ:ప్రభుత్వపరంగా పూర్తి అండదండలు: తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ మరవదని, లింగాల కేదారి కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందించి నిరంతరం అండగా ఉంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. తక్షణ ఆర్థిక సహాయం: పరామర్శ అనంతరం కేదారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వారికి తక్షణ సహాయం కింద ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవంగానే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలి

## బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి

## ఆత్మకూర్ మండల కేంద్రంలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ

(ఆత్మకూర్ -- పవర్):

సెప్టెంబర్ 17వ తేదీని 'ప్రజాపాలన దినోత్సవం'గా కాకుండా అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం'గానే నిర్వహించాలని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆయన ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ: చారిత్రాత్మక విమోచనం: 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం, రజాకార్ల క్రూర పాలనలోనే కొనసాగిందని గుర్తుచేశారు. రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన వీరోచిత పోరాటంలో ఎందరో వీరులు అమరులయ్యారని తెలిపారు. పటేల్ చొరవ -- ఆపరేషన్ పోలో: ఉక్కుమనిషి, నాటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న 'ఆపరేషన్ పోలో' ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై తెలంగాణకు విమోచన లభించిందని పేర్కొన్నారు. చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి: తెలంగాణ చరిత్ర, రజాకార్ల అరాచకాలు మరియు విమోచన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల




త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, యువతకు విమోచన చరిత్రపై అవగాహన కల్పించాలని కోరారు.

ప్రభుత్వ తీరుపై మండిపాటు: విమోచన దినోత్సవం కోసం బీజేపీ ఏళ్లుగా పోరాటం చేసిందని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిస్తే.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించడం సరైన విధానం కాదని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఎదులాపురం శ్రావణ్ కుమార్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పైడిపోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వేములపల్లి శ్రీలత, మామునూరు శ్రీనివాస్, ముద్దేర గోపాల్, రావర్ల నరేష్, వంగాల బుచ్చిరెడ్డి, జక్కుల మహేందర్, పీసాల సాంబయ్య, మార్గం మాచర్ల స్వామి, బలభద్ర దినేష్, పెండ్యాల సునీల్ రెడ్డి, బత్తిని వీరస్వామి, కుమార్, పోగుల యాదగిరి, రత్నాకర్, కందికొండ ప్రవీణ్, చిరంజీవి, ఆవుల సాంబయ్య, సాయిరాం, దిలీప్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూర్ మండల కేంద్రంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

(ఆత్మకూర్ -- పవర్):



భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకలను ఆత్మకూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ:దేశ ప్రగతికి నాయకత్వం: దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెడుతూ ప్రజా సంక్షేమం, భద్రతకు పెద్దపీట వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వం దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలి: నిరంతరం దేశ సేవకే అంకితమైన ప్రధాని మోదీ గారు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా నాయకులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు, ఇర్సడ్ల సదానందం, ఎదులాపురం శ్రావణ్ కుమార్, సర్పంచ్ మోరే రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పైడిపోరెడ్డి ప్రదీప్ రెడ్డి, వేములపల్లి శ్రీలత, మామునూరు శ్రీనివాస్, ముద్దేర గోపాల్, రావర్ల నరేష్, వంగాల బుచ్చిరెడ్డి, జక్కుల మహేందర్, పీసాల సాంబయ్య, మార్గం మాచర్ల స్వామి, బలభద్ర దినేష్, పెండ్యాల సునీల్ రెడ్డి, బత్తిని వీరస్వామి, కుమార్, పోగుల యాదగిరి, రత్నాకర్, కందికొండ ప్రవీణ్, చిరంజీవి, ఆవుల సాంబయ్య, సాయిరాం, దిలీప్, శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చీరకట్టులో కామాక్షి కొత్త స్టైల్!

### వైరల్‌గా మారిన ఫొటోలు

'పొలిమేర' ఫేమ్ నటి కామాక్షి భాస్కర్ సోషల్ మీడియాలో న్యూ స్టైల్‌లో చీరకట్టుతో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. చీరను ఎన్నో రకాలుగా ధరించవచ్చని, ఆధునిక శైలిలో ప్రయోగాలు చేయడం ఎప్పుడూ సరదాగానే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. లుక్ ఎంత ట్రెండీగా ఉన్నప్పటికీ సౌకర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండటమే ముఖ్యమని తెలిపారు. ట్రెండ్‌ను అనుసరించడం కంటే నచ్చిన విధంగా, తనదైన శైలిలో చీరను ధరించడమే ప్రత్యేకత అంటూ కామాక్షి భాస్కర్ చెప్పుకొచ్చారు. 'ఫొటో కోసం ట్రెండ్.. జీవితం కోసం సౌకర్యం' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.





# కనకాంబరం చీరలో ఫరియా ఫిదా!

### చీరకట్టులో మెరిసిన 'జాతిరత్నాలు' బ్యూటీ

సినీ ప్రేక్షకులకు 'జాతిరత్నాలు' సినిమాతో దగ్గరైన నటి ఫరియా అబ్దుల్లా తన తాజా ఫొటోలతో మరోసారి సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. తాజాగా కనకాంబరం రంగు చీరలో దిగిన ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో షేర్ చేశారు. పూల డిజైన్‌తో కూడిన చీరలో ఫరియా అందంగా కనిపిస్తూ ఫొటోలకు పోజులిచ్చారు. చీరకు తగ్గట్టుగా సింపుల్ జ్యువెలరీని ధరించి సహజమైన లుక్‌లో ఫరియా ఆకట్టుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో ఆమె ఇచ్చిన పోజులు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా కనకాంబరం రంగు చీరలో ఫరియా లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఫరియా తరచూ తన ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటుంటారు. ఈ క్రమంలో తాజాగా షేర్ చేసిన చీర ఫొటోలు కూడా నెట్టింట వైరల్‌గా మారాయి. ఫొటోలను చూసిన అభిమానులు ఆమె లుక్‌ను ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. చీరలో ఫరియా మరింత అందంగా కనిపిస్తున్నారంటూ పలువురు పేర్కొంటున్నారు.



# స్టార్ కిడ్‌కు నిరాశ

### మూవీ ఫ్లాప్‌తో రాషా తడానీకి అవకాశాలు నో

సినీఇండస్ట్రీలోకిఅడుగుపెట్టడంస్టార్ కిడ్స్‌కు పెద్ద కష్టమేమీ కాదు. త
దండ్రుల సినీ నేపథ్యంతో సులభంగానే అవకాశాలు దక్కించుకుంటార
అయితే ఆ తర్వాత ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడం మాత్రం పూర్తిగా వా
ప్రతిభ, కథల ఎంపికపైనే ఆధారపడి ఉంటుంది. కొందరు స్టార్ కిడ్స్ త
టాలెంట్‌తో సొంత గుర్తింపు తెచ్చుకుంటే.. మరికొందరు మాత్రం ఆశి
చిన స్థాయిలో అవకాశాలు అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారు.
జాబితాలో బాలీవుడ్ నటి రవీనా టాండన్, సినీ డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడా
కుమార్తె రాషా తడానీ పేరు కూడా వినిపిస్తోంది. తల్లిదండ్రుల సినీ నే
థ్యంతో బాలీవుడ్‌లో 'ఆజాద్' చిత్రంతో హీరోయిన్‌గా అరంగేట్రం చేసిం
ఈ సినిమాలో అజయ్ దేవగన్, అమన్ దేవగన్, డయానా పెంటి తది
రులు కీలక పాత్రలు పోషించారు.ఆ తర్వాత రాషా తడానీ తెలుగులో 'శ్రీ
వాస మంగాపురం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దివంగ
నటుడు కృష్ణ వారసుడు జయకృష్ణ కూడా ఈ చిత్రంతోనే హీరోగా పరి
యమయ్యారు. సినిమాలో ఇద్దరి నటనకు ప్రశంసలు వచ్చినప్పటికీ.. కథ
బలం లేకపోవడంతో ప్రేక్షకుల ఆదరణ దక్కలేదు. దీంతో సినిమా ఆశించి
ఫలితాన్ని అందుకోలేకపోయింది. మొదటి తెలుగు సినిమా నిరాశపర
డంతో రాషాకు టాలీవుడ్‌లో తదుపరి అవకాశాలు దక్కలేదు. దీంతో ఆ
మళ్లీ బాలీవుడ్‌పైనే దృష్టి పెడుతోందా? లేక తెలుగులో సరైన కథ కోస
ఎదురుచూస్తోందా? అనే చర్చ జరుగుతోంది. మరోవైపు టాలీవుడ్
కొత్తతరం హీరోయిన్లు వరుస అవకాశాలతో దూసుకెళ్తున్న నేపథ్యం
రాషా తడానీకి మరో తెలుగు ప్రాజెక్ట్ దక్కుతుందా? అన్నది ఆసక్తికరం
మారింది.

# బాలి వెకేషన్‌లో ఐషా శర్మ

### గ్లామర్ షోతో మెరుపులు



రెగ్యులర్‌గా గ్లామరస్ ఫొటోషూట్లతో సందడి చేయడం నటి ఐషా శర్మకు అలవాటే. శర్మ సిస్టర్స్ ఎక్కడ కనిపించినా ఫొటోగ్రాఫర్లు ఫొటోల కోసం ఆసక్తి చూపుతుంటారు. తాజాగా బాలిలోని కాంగు నుంచి ఐషా శర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ఫొటోల్లో ఐషా మరోసారి స్టెలిష్ లుక్‌తో ఆకట్టుకున్నారు. ఆమె వెకేషన్ లుక్, ఫిట్‌నెస్‌పై అభిమానులు, ఫాలోవర్లు ప్రశంసలు కురిపించారు. హార్ట్, ఫైర్ ఎమోజీలతో కామెంట్ సెక్షన్‌ను నింపేశారు. ఆమె ధరించిన దుస్తులపైనా పలువురు ప్రశంసలు కురిపించారు. అయితే కొందరు నెటిజన్ల కామెంట్లు మాత్రం భిన్నంగా కనిపించాయి. పలువురు యూజర్లు ఇతరుల కామెంట్లకు 'నేను అందంగా లేనా?', 'నేను హాట్ కాదా?' అంటూ పదేపదే రిప్లైలు ఇవ్వగా.. మరికొందరు తామర పువ్వు ఎమోజీలను వరుసగా పోస్ట్ చేశారు. దీంతో అసలు పోస్టుకు సంబంధం లేని కామెంట్లతో కామెంట్ సెక్షన్ కొంత స్పామ్‌లా మారింది.

మరోవైపు కొందరు ఐషా ఫిట్‌నెస్, గ్లోయింగ్ లుక్, బాలి వెకేషన్ వాతావరణాన్ని ప్రశంసిస్తే.. మరికొందరు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీంతో సెలబ్రిటీల సోషల్ మీడియా పోస్టుల్లో ప్రశంసలతో పాటు అనుచిత కామెంట్లు కూడా ఎదురవుతున్నాయనే విషయం మరోసారి చర్చకు వచ్చింది.



# చిరునవ్వుతో కట్టిపడేసిన రాశి సింగ్

### సోషల్ మీడియాలో ట్రెండింగ్

హీరోయిన్ రాశి సింగ్ సోషల్ మీడియాలో మరోసారి సందడి చేస్తున్నారు. తాజాగా రంగురంగుల డిజైన్‌తో ఉన్న అందమైన డ్రెస్‌లో దిగిన ఫొటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ఈ ఫొటోల్లో సంప్రదాయ ఆభరణాలతో పాటు స్టెలిష్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. సహజమైన వెలుతురులో తీసిన ఈ ఫొటోల్లో రాశి సింగ్ చిరునవ్వుతో ఎంతో అందంగా కనిపిస్తున్నారు. జుంకాలు, బిందీతో పాటు డ్రెస్‌కు తగ్గట్టుగా చేసిన అలంకరణ ఆమె లుక్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఫొటోలు షేర్ చేసిన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వీటిని చూసిన నెటిజన్లు రాశి సింగ్ లుక్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందం, చిరునవ్వు ఎంతో బాగున్నాయంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.